క్లుప్తంగా

దేశాన్ని ఆర్థికంగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్



మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : దేశాన్ని ఆర్థికంగా నిలబెట్టిన ఘనుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు రేపాకుల కోటయ్య, పోతుల జ్ఞానయ్య, పాషా, గోవిందరావు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ



మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. స్టోర్ రూంలో వంట సరుకులు, బియ్యం పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యదర్శులు విజయ, రాజా, జేపీ మట్టయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా నాగునాయక్



నాగునాయక్‌ను అభినందిస్తున్న రైతులు

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండా ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా గ్రామానికి చెందిన రమావత్ నాగునాయక్ ఎన్నికయ్యారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చెన్నానాయక్, బోడ్యానాయక్, లచ్చిరాం, యాంకూ, శివాజీ, మోహన్, భగవాన్, మోతీలాల్, సక్రూ తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 8వ తేదీన జరిగే శోభాయాత్రకు ప్రతిఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని వేణుగోపాలస్వామి ఈఓ గుజ్జుల కొండారెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన శోభాయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యరగాని నాగన్న, తన్నీరు మల్లికార్జున్, కోతి సంపత్ రెడ్డి, జక్కుల వెంకయ్య, దొంతగాని శ్రీనివాస్, గొట్టే రామయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, గుండా రమేష్, కేవీఎన్ మూర్తి, అమర్‌నాథ్‌రెడ్డి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదం

చిలుకూరు : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని ఎంఈఓ గురవయ్య అన్నారు. శుక్రవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో చిలుకూరు మండల ఈఎల్‌టీఏ గ్రూఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల వక్తృత్వ, ఒలింపియాడ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎమ్ కరుణాకర్‌రెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయుడు కోదండరామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌తో ఉద్యోగ అవకాశాలు

హుజూర్‌నగర్ : ఇంగ్లిష్ పరిజ్ఞానంతో విద్యా, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని మండల నోడల్ అధికారి బి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఎస్ఎస్‌పీ క్యాంపు పాఠశాలలో మండల స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్, ఉపన్యాస పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంగ్లిష్ కోఆర్డినేటర్ కేవీ సత్యనారాయణ, శ్రీదేవి, అపర్ణ, నాగమోహన్, సుజాత, భవాని, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వానరాలు మృతి

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని లింగగిరి వద్ద రోడ్డుపై బైక్ ఢీకొని రెండు వానరాలు మృతి చెందగా.. ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామానికి చెందిన పగిల్లపల్లి చంటి బైక్‌పై హుజూర్‌నగర్ వస్తుండగా రోడ్డుపై కోతుల గుంపు అడ్డుగా రావడంతో వాటికి బైక్ తగిలింది. దీంతో రెండు వానరాలు అక్కడికక్కడే మృతి చెందాయి. బైక్‌తో సహా రోడ్డుపై పడిన చంటికి కాలికి తీవ్రగాయమైంది. స్థానికులు కోతుల గుంపును చెదరగొట్టి 108 వాహనంలో చంటిని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సావిత్రిబాయి ఫూలేకు ఘన నివాళి

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



హుజూర్‌నగర్ : టౌన్ హాల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న యరగాని నాగన్న, తన్నీరు మల్లికార్జున్, తదితరులు



మునగాల : ఆకుపాములలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



మేళ్లచెరువు : ఎమ్మార్సీలో నివాళులర్పిస్తున్న ఎంఈఓ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు



గరిడేపల్లి : నివాళులర్పిస్తున్న ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రమాదేవి, తదితరులు



కోదాడరూరల్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నేరేడుచర్లలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాల్గొన్న ప్రిన్సిపాల్ విజయనాయక్, అధ్యాపకులు



నేరేడుచర్లలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



అనంతగిరి : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తహసీల్దార్ హిమబిందు, ఎంఈఓ శ్రీనివాసరావు తదితరులు



చిలుకూరు: ఎమ్మార్సీ భవనంలో నివాళులర్పిస్తున్న ఎంఈఓ, హెచ్ఎమ్‌లు, ఉపాధ్యాయులు



మోతె : రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలలో..



కోదాడ : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మునగాల : నర్సింహులగూడెంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో..



హుజూర్‌నగర్ : బీసీ గురుకుల కళాశాలలో..



కోదాడ : కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



కోదాడ : కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో..

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. శుక్రవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వ తరగతి, 9వ తరగతిలలో మిగిలిన సీట్లకు కూడా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని వినతి

నడిగూడెం : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శుక్రవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు రామకృష్ణారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, రాజుల మణితేజ, నరేష్, సురేష్, సతీష్, నవీన్ నాయడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె



నినాదాలు చేస్తున్నశ్రీనివాసరావు, కార్మికులు

హుజూర్‌నగర్ : పెరిగిన సివిల్ సప్లయ్ హమాలీ రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా అ ధ్యక్షుడు జడ శ్రీనివాస్, యూనియన్ నాయకులు బానోతు సైదులు, వండుగ వెంకన్న, గోపి, జక్కుల మల్లయ్య, బాలాజీ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 1వ ఫీడర్‌లో లైన్ ఏబీ స్విచ్‌లు పెడుతున్నందున్న శనివారం పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీఓస్ కాలనీ, సాయిబాబా థియేటర్ రోడ్డు, మెయిన్ రోడ్, సుందరయ్య నగర్, చంద్రం హోటల్ బజార్‌లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కేసుల భారం తగ్గించడానికి కృషిచేయాలి



న్యాయమూర్తి శ్యాంశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : కేసుల భారం తగ్గించడానికి న్యాయవాదుల సహకారం ముఖ్యమైనదని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయమూర్తిని హుజూర్‌నగర్‌లోని తన చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, ఏజీపీ శ్రీనివాసుల రేణుక దేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, కొట్టు సురేష్, మద్దుల నాగేశ్వరరావు, సైదా హుస్సేన్, బుడిగ నరేష్, రామినేని వెంకటేష్, నాగూర్‌పాష, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పారా స్పోర్ట్స్‌లో క్రీడాకారుల ప్రతిభ



సీఎం కప్ పారా స్పోర్ట్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు

గరిడేపల్లి: సీఎం కప్ పారా స్పోర్ట్స్‌లో గరిడేపల్లి క్రీడాకారులు ప్రతిభకనబరిచారు. డిసెంబర్ 21 నుంచి ఈ నెల 2 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పారా స్పోర్ట్స్ సీఎం కప్‌లో గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెరువుకు చెందిన అమరారపు సైదులు, అప్పన్నపేట గ్రామానికి చెందిన గుర్రం నరేష్‌రెడ్డి పారా వాలీబాల్‌లో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించాడు. అదేవిధంగా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి ప్రతిభ కనబరిచాడు.

గడ్డివాము దగ్ధం

కోదాడరూరల్ : మండలంలోని దోరకుంటలో శుక్రవారం ఐదెకరాల గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పాడి రైతు కృష్ణారావు ఇంటి సమీపంలో గడ్డివాము వేసుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డివాము కాలిపోతుండటంతో గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకొని మంటలను అదుపుచేశారు. అప్పటికే 70 శాతం మేర గడ్డి కాలిపోయినట్లు బాధిత రైతు తెలిపారు.

గ్రామ కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని మాధవరంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ దస్తగిరి, కార్యదర్శిగా గంధం నాగరాజు, కోశాధికారిగా ఎస్.ప్రసాద్, సహాయ కార్యదర్శిగా షేక్ నాగుల్, ఉపాధ్యక్షుడిగా రఫీను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ దస్తగిరి, మామిడి నాగేంద్రబాబు, పల్లి నాగరాజు, మామిడి గుర్వయ్య, కోల ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణ



మునగాల : జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, నాయకులు



చిలుకూరు : ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ గురువయ్య, సంఘం నాయకులు

మునగాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాండురంగాచారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు వై.విక్రమ్‌రెడ్డి, బి.హుస్సేన్, కోశాధికారి టి.ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు పి.వాణి, ఉపాధ్యాయులు వి.గోవర్ధన్, బి.రమేష్, బి.శ్రీధర్‌రెడ్డి, ఎం.వెంకటాచారి, పి.వీరస్వామి, ఎం.లక్ష్మి పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఆదర్శ పాఠశాలలో టీయస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ ఆవిష్కరించారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : మండల వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాధికారి చత్రునాయక్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలసైదిరెడ్డి, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సీనియర్ కార్యకర్తలు బర్మావత్ నాగేశ్వరరావు, ఆర్.రవీందర్, యలక సైదిరెడ్డి, రావుల రాంబాబు, పిట్ట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను అ సంఘం నాయకులు.. ఎంఈఓ గురవయ్యతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి అంకిరెడ్డి, సురగాని లింగయ్య, నాయకులు గుండు ఆదినారాయణ, రామనర్సయ్య, శ్యామ్‌సన్,



గరిడేపల్లి : టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

బీవీఎల్ ప్రసాద్, సీహెచ్ కాశీనాథం, కస్తూరి అప్పారావు, షేక్ జానిమియా, పుట్టపాక నరసింహారావు, కృష్ణ, కొండా రామాంజనేయులు, రామారావు, ముదిగొండ సురేష్, బాలేబోయిన పవన్, గురువారెడ్డి, రామకృష్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో శుక్రవారం ఎస్టీయూటీఎస్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ వెంకటాచారి ఆవిష్కరించారు. ఎస్టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కందుల కిరీటం, నేలపట్ల సత్యనారాయణగౌడ్, నాయకులు సైదులు, లోకేష్, సైదయ్య, రాజేష్, వేణుగోపాల్, గోపి, నుస్రత్‌జాన్, రజియా, హసీనా, నీరజ, వనజ, వాణి, హరిప్రసాద్, సతీష్, రవితేజ, సాయికృష్ణ, పీఈటీ నరేష్, తెలుగు పండిట్ మల్లేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రత్యేక అలంకారాలు, పూజలు



నేరేడుచర్ల : వెన్నవేంకటేశ్వరుడి అలంకరణలో శ్రీవారు



మేళ్లచెరువు : శాకాంబరి అలంకారంలో స్వామివారు



నడిగూడెం : శ్రీకోదండరామస్వామి ఆలయంలో పుష్పయాగంలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్ : శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల ప్రాచీన శ్రీవైష్ణవ క్షేత్రమైన రుక్మిణీ సత్యభామ గోదాదేవి సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాతసేవ, శ్రీకృష్ణగోదాదేవి అష్టోత్తరనామ పూజలు, తిరుప్పావై సేవాకాలం వంటి వైష్ణవ సంప్రదాయ పూజలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆయన చైర్మన్ అమరనాయిని వెంటకటేశ్వరావు దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాకాంబరి అలంకారంలో స్వామివారు

మేళ్లచెరువు : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీగోదా భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, నిత్యార్చన, తిరుప్పావై 19 వ రోజు పాశుర విన్నపం నివేదన గావించారు. స్వామివారు శాకాంబరి అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరినాథుని రంగభట్టాచార్యులు, తరుణ్ దత్తు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో కుంకుమార్చన

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి, అభయాంజనేయస్వామి ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేశారు. శ్రీసూక్తం పారాయణం, వేదపఠనం, అష్టోత్తరాలు, పాశురపఠనం గావించారు. పూజారులు, అధికారులు, పాలవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వెన్నవేంకటేశ్వరుడిగా దర్శనం

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి శ్రీవేంకటేశ్వరస్వామిని వెన్నతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి.. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. విష్ణు సహస్రనామం, సేవాకాలం, తిరుప్పావై పఠనం గావించారు. సాయంత్రం తామర పువ్వులతో పూజలు చేశారు.

రాములోరికి పుష్పయాగం

నడిగూడెం : ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం సౌందర్య లహరి పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన జానకిరామ్ భక్త బృందం ప్రతినిధి లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో ఈ పుష్పయాగం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కేవీఎస్ఎన్ గుప్త, వందనపు సూర్య ప్రకాశ్‌రావు, మోహన్‌రావు, దయాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కోదాడరూరల్ : స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ వెంకటేశ్వరరావు దంపతులు